# డల్లాస్‌లో మహాత్మాగాంధీ విగ్రహం



డల్లాస్ మేయర్ లెప్పర్ట్‌తో ప్రసాద్ తోటకూర

అమెరికా: లక్షమంది ప్రవాస భారతీయులు నివసిస్తున్న డల్లాస్ నగరంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్(ఐఎఎఫ్‌సి) ప్రధాన కార్యదర్శి తోటకూర ప్రసాద్ తెలిపారు. గాంధీ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన డల్లాస్ మేయర్ టామ్ లెప్పర్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో గుర్తింపు పొందిన శిల్పి బి.శివ వరప్రసాద్‌తో విగ్రహం తయారు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వాహణకు ఇప్పటికే పదివేల డాలర్లు కేటాయించినట్లు వివరించారు. ప్రసాద్ తోటకూర, ఐఎఎఫ్‌సి సభ్యులు డాక్టర్ తారాకుమార్ రెడ్డి, పియూష్ పటేల్, టి. కుందావాలా, డాక్టర్ సి.ఆర్.రావ్, డాక్టర్ నిరంజన్ త్రిపాఠి, రావ్ కలవాల, డాక్టర్ సత్ గుప్తా, రీనేదుతియా, తదితరులు సమావేశమై ఐఎఎఫ్‌సి చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు.